క్లుప్తంగా

17న మండల సమావేశం

సీఎస్‌పురం(పామూరు): మండల సర్వసభ్య సమావేశం 17వతేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ మూడ్రమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజశేఖర్

పీసీపల్లి: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ అత్యాల జపన్య, ముద్దపాడు సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం ముద్దపాడులో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటలను సహజమన్నారు. సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం, మేకల మాల్యాద్రి, పరుచూరి రమేష్ ఉన్నారు.

వైభవంగా మహా నివేదన, గోపూజ


మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహానివేదన, గోపూజ రుత్వికులు మంకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ముందుగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి గర్భాలయాన్ని ప్రత్యేక పూలతో సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకట్రావు, ఉపసర్పంచ్ టి.బాబు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా పండుగలా సంక్షేమం

- వైఎస్సార్ భవన్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు
- వైఎస్సార్ సీపీ పాలనలో చరిత్రలో లేని విధంగా ప్రతి కుటుంబానికి లబ్ధి
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- ఎమ్మెల్యే బుర్రా దంపతులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ గఫార్, కౌన్సిలర్లు


ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, లక్ష్మీ దంపతులను సన్మానిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, మహిళా కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు


భోగి వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతి ఇంటా పండుగలా సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఆదివారం మున్సిపల్ పాలక మండలి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ నేతృత్వంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్, లక్ష్మీ దంపతులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇంటింటికి, ప్రతి పేద సామాజిక వర్గానికి చరిత్రలో లేని విధంగా లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి మారుల మూల ప్రాంతంలో కూడా సంక్షేమ ఫలాలు ఇంటింటికి అందిస్తూ.. సంక్రాంతి శోభను పంచుతూ.. భవిష్యత్‌లో మరింత అభివృద్ధికి భరోసా కల్పిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సంక్షేమ రథసారధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. తొలుత మున్సిపల్ చైర్మన్ గఫార్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఎస్‌కే కరీమున్ ఖాశింసా, షఫీ జాస్మిన్, పసుపులేటి దీప, దేవకి సత్యావతి, చొప్పరపు మాధవి, పులి విజయలక్ష్మీ, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, లక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బుర్రా దంపతులు మున్సిపల్ పాలక మండలి సభ్యులను, మహిళా కౌన్సిలర్లను, చైర్మన్ అబ్దుల్ గఫార్ దంపతులను, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతరెడ్డి దంపతులను, వాసవీ సత్ర సముదాయల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు దంపతులను, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లును తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం చీర సారె, దుస్తులు అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, ఎస్‌కే ఖాజా, అబ్రహం లింకన్, మహిళా నాయకులు కనమర్లపూడి లక్ష్మీ మోహన్, నాగూర్‌బీ, భారతీ, ప్యారీ జాన్,దుర్గమ్మ, భాగ్యమ్మ, అరుణా, నాగమణి, నల్లబాల రత్తమ్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే జిలాని, జాని, మీరావలి, సయ్యద్ నాయబ్ రసూల్, శిగా కృష్ణారావు, కంటు గురవయ్య, తోగురు పిచ్చయ్య, బొట్టు శ్రీను, ద్రోణాదుల చెంచులు, చెరుకూరి కాశయ్య, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, మాలీ యాదవ్, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక వైఎస్సార్ భవనల్ వద్ద ఏర్పాటు చేసిన భోగి వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. భోగి సంబరాలను పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు.

హనుమంతునిపాడు: మండలంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్క గుమ్మం ముందు భోగి మంటలను ఏర్పాటు చేశారు. తెల్లవారుజామునే మంటలను నిర్వహించి భోగి వెచ్చదనాన్ని తీసుకున్నారు. ఇళ్ల ముందు రంగు రంగుల రంగ వల్లులతో ముగ్గులు నిర్వహిండంతో గుమ్మాలు కళకళలాడాయి.

సీఎస్‌పురం(పామూరు): భోగి పర్వదిన వేడుకలను మండల ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువత వేకువజామునే ఉత్సాహంగా భోగి మంటలు వేశారు. స్థానిక కామాక్షీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి, వడ్డెపాలెంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పామూరు: భోగి పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వేకువజామునే కుటుంబసభ్యులంతాకలిసి భోగి మంటలు వేశారు. భోగి పండుగ సందర్భంగా పట్టణంతోపాటు పలు గ్రామాల్లో వేసిన ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. భోగి పండుగ సందర్భంగా స్థానిక మదన వేణుగోపాలస్వామి, వల్లీ భుజంగేశ్వర స్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి, సత్యనారాయణస్వామి, సాయిబాబా, మహాలక్ష్మి, అయ్యప్ప ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంవద్ద ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో భోగిమంటలు వేశారు.

సింగరాయకొండ/టంగుటూరు/పొన్నలూరు: కొండపి నియోజకవర్గంలో భోగి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగువారికి అత్యంత ముఖ్య పండగైన సంక్రాంతి సందర్భంగా దూర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు స్వగ్రామాలకు చేరుకోవడంతో సందడి నెలకొంది.

టంగుటూరులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రావూరి అయ్యావారయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు భోగి మంటలు వేశారు, జమ్ములపాలెంలో సంక్రాంతి సంబరాలు 22వ వార్షికోత్సవం సందర్భంగా భోగి మంటలు ఆటల పోటీలు నిర్వహించారు. పొన్నలూరు మండలంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.


పామూరులో వాసవీమాత ఆలయం వద్ద భోగి మంటలు ...


టంగుటూరులో భోగి మంటలు


హెచ్‌ఎంపాడులో భోగి మంటలు


సీఎస్‌పురం వడ్డెపాలెంవద్ద వేస్తున్న భోగిమంటలు


పొన్నలూరు భోగి మంటలు ..









పార్టీ శ్రేణులకు స్పెషల్ షో


పార్టీ శ్రేణులతో కలిసి సినిమాను వీక్షిస్తున్న ఎమ్మెల్యే బుర్రా దంపతులు

కనిగిరి రూరల్: ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు స్థానిక సుదర్శన్ థియేటర్‌లో ఉచితంగా 'గుంటూరు కారం' షోను చూపించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సుమారు 400 మంది పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు సినిమాను వీక్షించారు.







కాపు యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీలను చూస్తున్న గ్రామస్తులు

జరుగుమల్లి: భోగి పండుగ సందర్భంగా మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామంలో కాపు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తమిళనాడు మాజీ చీఫ్ సెక్రటరీ పాపిశెట్టి రామ్మోహనరావు, ఆయన సోదరులు విజయ్, శ్రీనివాసరావు పర్యవేక్షించారు. గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన పోటీలను 600 మంది తిలకించారు. మొదటి బహుమతి రూ.3,116ను హేమలత, రెండో బహుమతి రూ.2,116ను ప్రవల్లిక, మూడో బహుమతి రూ.1,116ను మరో మహిళ గెలుచుకున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, గురువులు

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 22 ఏళ్ల క్రితం 2000–21లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మళ్లీ అదే పాఠశాలలో ఆదివారం కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయికకు అప్పటి విద్యార్థుల్లోని కొందరు చొరవ తీసుకుని ముందుకు వచ్చి తమతో చదువుకున్న విద్యార్థులతో సంప్రదింపులు జరిపి ఒకచోటకు తీసుకొచ్చారు. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు హాజరై నాటి గురువులు ఎం.రాధాకృష్ణశర్మ, జీవీ శేషగిరిరావు, కె.సుబ్బారెడ్డి, రవిశంకర్, లక్ష్మీనారాయణకు పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు.

నేడు గుండ్లసముద్రంలో ముగ్గుల పోటీలు

మర్రిపూడి: మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎడ్ల పందేల కోర్టు వద్ద సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పోటీల్లో మొదటి బహుమతి ఫ్రిజ్, రెండో బహుమతి వాషింగ్ మెషీన్, మూడో బహుమతి డ్రస్సింగ్ టేబుల్‌తోపాటు కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. దాత తుమ్మాటి వెంకట నరసింహారెడ్డి సహకారంతో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ టీపీ డైరీ ఆవిష్కరణ


డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవనలో ఆదివారం వైఎస్సార్ టీపీ డైరీని, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మున్సిపల్ వైఎస్సార్ టీపీ రాష్ట్ర నాయకులు గజ్జల తిరుపతిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

